
# అలకానగరం



**విధి** బలీయమైనది. కాని భవిష్యత్తు నిగూఢము, గుప్తమైనది. అందువల్లే భగవంతుని వికటహాసాన్ని మానవుడు సహనంతో భరించగలుగుతున్నాడు. ఈ సత్యాన్ని నిరూపించడానికే మహేశ్వరి జీవితంలో చివరి అధ్యాయాన్ని వ్రాస్తున్నాను.

అర్ధరాత్రి. చీకటి దట్టంగా అలుముకున్నది. దురదృష్టవంతుణ్ణి పెనవేసుకున్న ఆవేదనలాగ ఆకాశాన చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. బోను నుండి బయటపడిన క్రూర జంతువులాగ, పెనుగాలి రయ్‌మని వీస్తూంది. మరికొంతసేపటికి కుండపోతగా వర్షం కురవడం ప్రారంభించింది. కష్ట సుఖాల తెరలవలె అప్పుడప్పుడు మెరుపులు, ఉరుములు. ఆనాటి వాతావరణం ప్రళయానికి సన్నిహితంగా ఉంది. విరాశ్రయుడు ఆశ్రయంకోసం పడే తపనలాగా, మెయిలు బండి శక్తినంతటిని కూడగట్టుకుని వచ్చి, స్టేషనులో ఒక్కసారి ఆగిపోయింది. గాలికి స్టేషనులో దీపాలు పోయినాయి. చీకటిగా ఉంది. మెయిలుబండిలో ఉన్న దీపాల వల్ల ప్లాటుఫారం మీద అక్కడక్కడ వెలుగు చారలు పడ్డాయి. వెలుగు అగుపిస్తేనే మానవాళిలో సంచలనం ఉంటుంది. అందువల్లే ఇంతవరకూ కునుకు తీస్తున్న జనం మెయిలు రాగానే అలజడి మొదలు పెట్టారు. వెలుగు ఆధారంగా బండిలోకి ఎక్కుతున్నారు. దిగేవారు దిగుతున్నారు.

మహేశ్వరి అదే బండిలో మొదటి తరగతిపెట్టెలో ప్రయాణం చేస్తూంది. వయస్సు ముప్పది సంవత్సరాలకు మించి ఉండదు. గుండ్రని ముఖం. బంగారు ఛాయ. నీలిరంగు పట్టుచీర కట్టుకుంది. రెండురోజుల నుంచి ప్రయాణం చేస్తూ ఉండడంవలన ముఖంలో బడలిక అగుపిస్తూంది. మెయిలు ఆగగానే తలుపు తీసుకుని బయటికి వచ్చింది. ఎవరికోసమో వెదుకుతూంది.

## చందాదారులకు విజ్ఞప్తి


చందాదారులకు పోస్టులో ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక ప్రతులు ప్రస్తుతం మద్రాసునుంచే పంపుతున్నామని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము. పోస్టుద్వారా ప్రతులు పొందగోరే పాఠకులు, చందాదారులు తమ చందా మొత్తాలను లోగడవలె విజయవాడకుకాక ఈ దిగువ చిరునామాకు పంపాలని కోరుతున్నాము.

సర్క్యులేషన్ మానేజరు
ఆంధ్రప్రభ లిమిటెడ్
డైరెక్టర్స్ ఆఫీసు
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్
మౌంట్‌రోడ్
మద్రాసు - 2

సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామొలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించబడ్డాయి! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి, గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చోనక్కర్లేదు. ఈ నాడు పామొలీవ్ లవండర్ టాల్క్‌తో, దానిలో కలసిన సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకోగలరు. పామొలీవ్ లవండర్‌ను వళ్ళు అంతా జల్లుకొని సొగసుగా వుండండి.

పామొలీవ్ లవెండర్ టాల్క్‌తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి




ఇంకా, పామొలీవ్ టాల్క్ డీలక్స్ 17 మనోహరమైన సువాసనలు కలిగి ఉన్నది

PT.G.8.TEL.

# అలకానగరం

తిరిగి పెట్టెలోపలికి చూస్తూంది. వ్యాధిగ్రస్తుడైన భర్త, ఈ లోకంతో తనకేమీ సంబంధం లేనట్టు కన్ను మూసుకుని పడుకుని ఉన్నాడు. పెట్టెలోపల నీలంరంగు దీపం వెలుగుతూంది. బుట్టల నిండా అనేక రకాల పళ్ళు అమర్చి ఉన్నాయి. పక్కనున్న బల్లమీద మందు సీసాలు పెట్టి ఉన్నాయి. బయట చల్లని ఈదురుగాలి వీస్తూంది. మహేశ్వరి తిరిగి పెట్టెలోకి వెళ్ళింది. చలిగాలి జొరబడకుండా కిటికీలు వేసింది. భర్తకు శాలువా ఒంటినిండా కప్పింది. తిరిగి బయటికి వచ్చింది. భర్తకు పాలు కావాలి. తెచ్చిన పాలన్నీ బండి కుదుపుకో ఒలికిపోయాయి. తన వెంట మరెవ్వరూ లేరు. తనే వెళ్ళి పాలు పట్టుకు రావాలి. వెడితే భర్త ఒంటరిగా ఉండిపోతాడు. ఎవరన్నా వచ్చి పెట్టెలో జొరబడితే... ఎత్తుకుపోయేందుకు ఏమీలేవు. అయినా ఆయనకు విద్రాభంగమైతే? ఈ ఆలోచనలతో ఆమె అక్కడే నిలబడిపోయింది. ఆమె దృష్టి ఎదురుగా నిలబడి ఉన్న మనిషిమీద పడింది. నీలిరంగు వెలుతురులో అతని ముఖం సరిగ్గా కనిపించడం లేదు. బుజాన పిల్లవాణ్ణి ఎత్తుకుని నిలుచుని ఉన్నాడు. పిల్లవాడు చలికి వణికి పోతున్నాడు. తన దగ్గిర ఉన్న తుండు గుడ్డ కప్పి పిల్లవాడికి గాలి తగలకుండా చూస్తున్నాడు. మహేశ్వరి అతని వంక చాలా సేపు చూసింది. ఎక్కడో, ఎప్పుడో, చూసిన గుర్తు. కాని, ఎక్కడ, ఎప్పుడు చూసిందో గుర్తులేదు. భర్త రోగపీడితుడైన రోజునుంచీ మహేశ్వరికి జ్ఞాపకశక్తి పూర్తిగా నశించింది. గడిచిన రోజులన్నీ ఆమెకు లీలగ గోచరిస్తున్నాయి. గతాన్ని తరిచి, తపించడంకంటే భవిష్యత్తును వెదకడమే మంచిదంటుంది. అందువల్లే అతి సామాన్యమైన విషయాలను ఆమె ఎప్పుడూ గుర్తు పెట్టుకోవడానికి ప్రయత్నించదు. బండి కదలడానికి సమయం కావస్తూంది. ఆలోచించి లాభం లేదు. అందువల్ల ధైర్యంచేసి ఆ మనిషిని పిలిచింది. అతడు పిల్లవాణ్ణి చలిబాధనుంచి తప్పించే ప్రయత్నంలో ఉన్నాడు. మొదటి కేకకు పలకలేదు.

"ఏమండీ.... మిమ్మల్నే. . దయచేసి ఒకసారి ఇటు రండి" అని కొంచెం బిగ్గరగా పిలిచింది. ఈసారి పిలుపు వినిపించింది. "నన్నేనా పిలిచేది మీరు?" అంటూ అతడు దగ్గిరికి వచ్చాడు. చేతిలో నిద్రపోతున్న పిల్లవాడు అలికిడికి కొంచెంగా కదులుతున్నాడు. అతని ముఖం ఇప్పుడు బాగా అగుపిస్తూంది. అతన్ని ఇదివరకు చూచినట్లు స్థిరపరుచుకుంది. కొంచెం ధైర్యంవచ్చింది.

"ఇక్కడ పాలు దొరుకుతాయా?"

"విచారించాలి..."

"మీరు ఈ బండిలో ప్రయాణం చేస్తున్నారా?"

"చెయ్యాలనే అనుకుంటున్నాను..."

"దయచేసి రెండు నిమిషాలు ఈ పెట్టెదగ్గిర ఉంటారా, ఇప్పుడే పాలు తీసుకువస్తాను..."

"మీరు త్వరగా రావాలి. నేను వెళ్ళి ఇంకా స్థలం వెదుక్కోవాలి...."

మహేశ్వరి ఫ్లాస్కు తీసుకుని వెళ్ళింది.

విషాదం కాలుష్యాన్ని కడిగివేసి, ఆత్మను పరిశుద్ధం చేస్తుందని, ఔన్నత్యం సంతరించిపెట్టుతుందని అనుభవించే వేళల్లో గుర్తుపెట్టుకోవడం ఎంత కష్టమో ఎలా చెప్పడం? కనకనే బాధితులు, దుఃఖితులు మాత్రమే తోడివారి కన్నీళ్ళు తుడవగలుగుతున్నారు, మరి.

వచ్చిన మనిషి పెట్టెలోకి తొంగిచూచాడు. అన్నిచోట్లా పరుపులు వేసిఉన్నాయి. పట్టు గలీబులు తొడిగిన దిండ్లు అమర్చి ఉన్నాయి. పక్కనే రెండు మూడు ట్రంకుపెట్టెలు ఉన్నాయి. బల్లమీద చాలా పుస్తకాలు ఉన్నాయి. కిటికీలకు గులాబీ తెరలు కట్టి ఉన్నాయి. ఒకచోట కారిపోయిన పాల మరకలు ఉన్నాయి. పక్కనే మంచంమీద, దోమతెర లోపల ఒక మనిషి నిద్రపోతున్నాడు. వచ్చిన మనిషి నిట్టూర్పు విడిచాడు. 'కలవాళ్లకు కావలసినంత' అనుకున్నాడు. మహేశ్వరి కోసం ఎదురుచూస్తూ నిలుచున్నాడు.

మహేశ్వరి తిరిగి వచ్చింది. అతనికి కృతజ్ఞత తెలిపింది. అతడు వెళ్లిపోబోతున్నాడు.

"మీకు అభ్యంతరంలేకపోతే... నా పెట్టెలో ప్రయాణం చెయ్యండి."

అతడు ఆగిపోయాడు. బండి అంతా నిండిపోయి కిటకిటలాడుతూంది. స్థలం ఎక్కడా దొరికేటట్లు లేదు. అదీకాక పిల్లవాడు నిద్రపోతున్నాడు. ఇరుకులో కూర్చుంటే నిద్రలేస్తాడు. ఏడుపు మొదలుపెడతాడు. ఈ పరిస్థితులన్నీ ఆలోచించి ఆమె అభ్యర్థనను తోసివెయ్యలేక పోయాడు.

గంట కొట్టారు. మెయిలుబండి బయలుదేరింది. వర్షం... పెనుగాలితో ప్రకృతి వికటాట్టహాసం చేస్తూనే ఉంది. గమ్యం చేరుకోడం కన్నా పరమార్థం లేదన్నట్లుగా రైలుబండి బలంగా ముందుకు దూసుకు పోతూంది.

"మీ పేరు 'మేఘనాధ్' కాదూ?"

"పూర్వాశ్రమంలో..."

"అంటే?..."

"సాహిత్య సేవ చెయ్యడం మానేసి చాలా రోజులయింది. ఆనాటి పేరు అది."

"మీ రచనలు అన్నీ చదివాను. అనేకసార్లు మీ ఫోటో పత్రికల్లో పడింది కదూ? అందువల్లే మిమ్మల్ని చూడగానే సుపరిచితులుగా కనుపించారు. అప్పుడు నేను కాలేజీలో చదువుతూ ఉండేదాన్ని. నిజంగా మీ రచనలు సాహిత్య ప్రపంచాన్ని... ఎక్కువగా విద్యార్థిలోకాన్ని ఉర్రూత లూగించాయి. మీ రచనలంటే నాకు ప్రత్యేకమైన అభిలాష."

"కావచ్చు. అదొక వెలుగు. వెలుగు ఎప్పటికైనా అంతరించాలి. చీకటికి తావు దొరకవద్దూ!"

ఇంతవరకూ మేఘనాధ్ పిల్లవాణ్ణి చంకన ఎత్తుకునే ఉన్నాడు. చేతులు పట్టుతప్పుతున్నాయి. మహేశ్వరి ఇది గమనించింది.

"బాబును ఈ పరుపుమీద పడుకోబెట్టండి" అంటూ పిల్లవాణ్ణి తీసుకోడానికి ప్రయత్నించింది. పిల్లవాణ్ణి పడుకోబెట్టాడు. మహేశ్వరి శాలువా తీసుకువచ్చి కప్పింది. కుర్రవాడికి అయిదు సంవత్సరాలు ఉంటాయి. దానిమ్మ పండు రంగు. గిరజాల జుట్టు. కొంచెం కోలముఖం. పట్టు పరుపుమీద హాయిగా పడుకున్నాడు.

"పేరేమిటి?"

"ఆనందుడు. కాని పేరుకుతగ్గ భవిష్యత్తు ఉందో, లేదో వీడికి..." అని పేలవంగా నవ్వాడు.

"ఏం, అట్లా అంటున్నారు?"

"పుట్టిన రెండు నెలలకే తల్లి కన్నుమూసింది. ఈ విఘాతానికి నా రచనా వ్యాసంగాలు కట్టుబడ్డాయి. ఇన్ని ఉపద్రవాలు సంభవించిన తరవాత కుర్రవాడికి మంచి భవిష్యత్తు ఉందంటారా?"

"మీ అదృష్టంమీదే పిల్లవాడి భవిష్యత్తు ఆధారపడి ఉందంటారా! నేను నమ్మను. ప్రతి మానవుడు ఉజ్జ్వలమైన భవిష్యత్తు ఉందనే బ్రతుకుతాడు. లేకపోతే బ్రతుకే భారమవుతుంది. అసలు బ్రతుకలేడుకూడాను."

"సరిగ్గా మీ అభిప్రాయాలనే కలిగి ఉండేవాణ్ణి. కాని పరిస్థితులు తారుమారు కావడంతో భావిమీద నమ్మకం పూర్తిగా నశించింది. పోనీలెండి. కాస్త వాడికి ఆశ్రయం దొరికి..." మాట ముగించకముందే మహేశ్వరి మధ్యలో అందుకుని—

"ఎవరికి?" అంది.

"కుర్రవాడికి..."

"ఎక్కడ?"

"ఎక్కడన్నా అనాథ శరణాలయంలో. అందుకే మద్రాసు వెడుతున్నాను."

"అక్కడన్నా హాయిగా బ్రతుకుతాడు. మీ వెంట ఉంటే విచారాన్ని మూటకట్టుకోడమేగా? అంతకన్నా వాడికి ఇచ్చే పిత్రార్జితం ఏముంది?" అని కిలకిల నవ్వింది మహేశ్వరి.

మేఘనాథ్‌కు ఆమె నవ్వు ముళ్ళు గుచ్చుకున్నట్లుగా ఉంది. కొంచెం బాధపడ్డాడు. అపరిచితురాలైన ఒక స్త్రీ తన్ను ఇంత చులకనగా మాట్లాడినందుకు ఆశ్చర్యపడ్డాడు కూడాను. ప్రసంగాన్ని ఆపివెయ్యాలనుకున్నాడు.

"చాలా పొద్దుపోయింది. మీరు విశ్రమించండి" అనివార్యంతం అనగలిగాడు.

"నేను నిద్రపోగా చూచి, పెట్టె అంతా కొల్లకొడదామనుకున్నారా! అయినా నేను నిద్రపోయి చాలా రోజులు అయింది. దేవతలలో నన్ను చల్లగా చూసేవాళ్ళు ఎవరన్నా ఉంటే, ఒక నిద్రాదేవతే అని చెప్పాలి" అంటూ మరొకసారి నవ్వింది. మేఘనాధ్ స్తంభించిపోయాడు. నిశ్చేష్టుడై రెండు కళ్లూ ఒప్ప చెప్పి చూస్తూ కూర్చున్నాడు. ఇంతలో మహేశ్వరి భర్త కొంచెం కదలడం ప్రారంభించాడు. కనురెప్పలు మూసుకునే ఉన్నాయి. ఆమె వెంటనే లేచింది. భర్త తల తన ఒడిలో పెట్టుకుంది.

"దయచేసి పాలగ్లాసు అందుకోండి" అంది. మేఘనాధ్ పాలగ్లాసు అందించాడు. భర్తకు పాలు తాగించింది. తిరిగి అతడు మైకంలో పడిపోయాడు.

"క్షమించండి. ఇంతవరకూ వీరిని గూర్చి మీకు పరిచయం చెయ్యలేదు కదూ? పాడుదాన్ని. ఈమధ్య సభ్యతలు పాటించడంకూడా మరిచిపోయాను. చూశారా, ఈ మాంగళ్యానికి చిహ్నం...నా ఆరాధ్యదైవం" అంది. తిరిగి వచ్చి ఆమె కుర్రవాడు పడుకున్న పక్కమీద కూర్చుంది. వాడు హాయిగా నిద్రపోతున్నాడు. వాడి వంక చూసింది.

"బాబు పాలు తాగుతాడా?" ప్రశ్నించింది.

"వద్దులెండి. వచ్చేటప్పుడు రెండు మిఠాయి ఉండలు తిని మంచినీళ్లు తాగాడు. చాలు."

"చూడండి, కడుపు ఏడుస్తూ ఉంది. లేపి కొంచెం పాలు ఇస్తాను."

"మీకు నమస్కారం. పుణ్యం ఉంటుంది. వాణ్ణి లేపబోకండి. మారాం పట్టాడంటే వాణ్ణి సముదాయించడం నా తరం కాదు" అన్నాడు. భర్త రోగపీడితుడు. మైకంలో ఉన్నాడు. తను ఒంటరిగా అర్ధరాత్రి భర్తను వెంటపెట్టుకుని ప్రయాణం చేస్తూంది. దుఃఖభారంతో ఆడది క్రుంగిపోవలసిన సమయం. కాని మహేశ్వరి చిలిపిగాను, చిరునవ్వుతోను మాట్లాడడం చూసి అతడు విస్మితుడైనాడు. ఆమె ఎంత శోకాన్ని సహిస్తూంది! మితిమీరిన దుఃఖం కరడుకట్టి, చివరకు వెన్నెల పులకరింపుగా చిరునవ్వు వెదజల్లుతూందా! అయితే ఆమె చిరునవ్వులో జీవంఉట్టిపడుతూఉంది. ఇది తెచ్చిపెట్టుకున్న నవ్వుకాదు. కాని జీవితంలో స్వచ్ఛమైన ఆనందం ప్రతిరూపం కాదు ఈ వ్యక్తి. అయితే ఈమె ఎవరు? అనంతమైన ఆనందానికి ప్రతిరూపమా? లేక వ్యథకు విచిత్ర రూప సంకలనమా? అతడు ఏమీ తేల్చుకోలేకపోయాడు. అతని మనస్సు వికలమైనందువల్ల ఈ విషయాన్ని గురించి దీర్ఘంగా ఆలోచించలేకపోయాడు. అందువల్ల, తనకేమీ సంబంధం లేనట్లు కిటికీ తెరలోంచి బాహ్యాన్ని చూస్తూ కూర్చున్నాడు. మబ్బులు దట్టంగా ఉన్నాయి. వర్షం కురుస్తూనే ఉంది. మెయిలు బండి రొదచేసుకుంటూ గమ్యంవైపు పరుగులు తీస్తూ ఉంది. మహేశ్వరి కూడా నిశితంగా ఆలోచిస్తూ కూర్చుంది. పెట్టెలో నిశ్శబ్దం తాండవిస్తూంది.

"నాలాంటి అందకత్తెనుమీరెక్కడన్నాచూశారా?" అంది. మేఘనాధ్‌కు పిడుగు పడ్డట్లయింది. బయటికి చూస్తున్నవాడల్లా ఒక్కసారి ఆమెవంక చూశాడు. వెంటనే తల పక్కకు తిప్పి ఆమె భర్తవంక చూశాడు.

"వారు వింటారని భయపడబోకండి. ఒకవేళ వినగలిగితే వారు చాలా సంతోషిస్తారు" అంది. మేఘనాథ్‌కు తప్పించుకోడానికి సందు చిక్కలేదు. ఈ ప్రశ్నకు జవాబిస్తే వడగళ్లవానలాగా ప్రశ్నల వరకురిపిస్తే? పోనీ, కిమ్మనకుండా కూర్చుంటే? ఊహూ ఊరుకోదు. ఆనందుని కన్నా ఎక్కువగా మారాం చేస్తుంది. ఈ ఆలోచనలో మునిగిపోయాడు.

"రచయితలకు అనుభవం ఎక్కువంటారు.

## తల్లావఝుల సరోజిని

## ఇంగ్లీషు టెరిలిన్




పెంట్, షర్టు ముక్కలు ( 1.25 & 2.15 మీటరు ) రెండు ముక్క లకు క్లియరెన్సు అమ్మకపు ధర రు. 25/-లు. రెండుసెట్లు ( 2.50 & 4.30 మీటరు ) రు. 48-లు. సూటు నిడివి ఇంగ్లీష్ టెరిలిన్ ( 3 మీటర్లు )
రు. 40/- వి.పి.పి. చార్జీలు రు. 2-50.
**ARVIND AGENCIES (WAP-25), Box 1408, Delhi-6.**

## ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్ల రకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.
**TOTAL HEALTH**
**Azad Market (A.P.V.)**
**Delhi-6**





# అలకానగరం

మీరు నిశితంగా ఆలోచించనూగలరు. విమర్శించనూ గలరు. అందువల్లే కొన్ని ప్రశ్నలకు మీ దగ్గిరనుంచి నేడు సమాధానం పొందదలుచుకున్నాను. ఈ ఒక్క రోజూ నేను పెట్టే బాధ మీరు అనుభవించాలి. మౌనం వహిస్తే లాభంలేదు. ఊం. చెప్పండి?''

"మీ ప్రశ్న ఏమిటి? ఇందాకా సరిగా వినిపించుకో లేదు.'' మహేశ్వరి తిరిగి చెప్పింది.

"అయితే ఉన్నమాట అంటే మీరు ముఖస్తుతి కింద భావించరుకదూ?''

"అందువల్ల మీరు నా దగ్గిరనుంచి ఏమీ వసూలు చెయ్యలేరు. ఒక్క దమ్మిడీ కూడా మీకు గిట్టదు.'' తిరిగి పకపక నవ్వింది. దానిమ్మ గింజల వంటి పళ్ల వరస. ఆమె ముఖంలోకి తీక్ష్ణంగా చూచాడు.

"ఎక్కడా చూడలేదు. అందువల్లే కావచ్చు. మీ లాంటి అందాన్ని ఎక్కడా నా రచనలలో వర్ణించలేక పోయాను. మీరు పరిహాసంగా తీసుకోకుండా ఉంటే ఒక మాట చెబుతాను. తీర్చిదిద్దిన మీ సౌందర్యం దేవకన్యలను గుర్తుకు తెస్తోంది.''

"అందరూ చెప్పినట్లే మీరూ చెప్పారు. విచిత్రం ఏమీలేదు. నా అందాన్ని గురించి నాకే ఎక్కువ తెలుసు నని ఇప్పుడు అనుకోవలసి వస్తోంది. నాకన్నా మరో అందకత్తె ఉండదని చెప్పటంకన్నా అందకత్తెలలో ఒకదాన్నని చెప్పుకోడానికి వెనకాడను.''

"మీతో పూర్తిగా ఏకీభవిస్తాను.''

"అంతకన్నా మీకు గత్యంతరం లేదు. మీరు పూర్తిగా ఓడిపోయినారు. ఇక చెప్తా వినండి. నా అందాన్ని చూచి ముగ్ధుడు కాని మగవాడు లేడు. చదువుకునే రోజుల్లో కుర్రవాళ్లంతా నామీద కన్ను వేసి ఉంచేవాళ్లు. అదొక ఆనందం వాళ్లకు. మరికొంత కాలానికి నన్ను చేబడదామని ఎంతమంది వచ్చారనుకున్నారు! రోజుకు రెండుమూడు సంబంధాలు వచ్చేవి. అంతా కోటికి పడగలెత్తినవారే సుమండీ! అప్పుడు మా నాన్నగారు ఏమన్నారో తెలుసా? 'అమ్మాయీ, చంద్రవంకను చూస్తే అందరూ కావాలంటారు. అందుకోడానికి ఎగబడతారు. నా దగ్గిర కుప్పలుగా ధనం ఉంది. కోటీశ్వరుడే కావాలని కోరుకోబోకు. గుణవంతుణ్ణి ఎన్నుకో' అన్నారు. నిజంగా నేను కోరిందీ అంతే. అప్పుడు ఏంచేశానో తెలుసా? మా ఇంట...మా ఆశ్రయంలో పెరిగి పెద్దవారయ్యాగు... వీరిని చేపట్టాను'' అని ఆగిపోయింది. మేఘనాథ్ పెద్ద నిట్టూర్పు విడిచాడు. తిరిగి చెప్పడం ప్రారంభించింది.

"మా నాన్నగారు తలుచుకుంటే మద్రాసు పట్టణాన్ని ఇట్టే కొనివెయ్యగలరు. ఏం? అట్లా చూస్తున్నారు? మీరు నమ్మలేకుండా ఉన్నారా?'' అంది.

"ఎంతమాట! మీ ప్రసంగాన్ని ఏకాగ్రతతో వింటున్నాను. చెప్పండి.''

"నేను నిజం చెబుతున్నాను కావాలంటే ఈ ఉంగరం చూడండి. మొత్తం 12 వజ్రాలు ఒక్కొక్క

వజ్రం ఎంతో తెలుసా? మీరూ, నేనూ ఊహించ లేనంత ఖరీదు. మా నాన్నగారు కూడా నేటి వరకూ ధర గుప్తంగానే ఉంచారు. అడిగితే ఏమంటారో తెలుసా? 'నీ కన్న చాల తక్కువ విలువకలవి. అయినా ఈ దేశానివి కావు. విలువకట్టేవాడు కరువైనాడు' అంటారు. నా వివాహానికి చేయించారు. నాకు ఉన్న నగలు, నాణ్యాలు అలకానగర పట్టమహిషికి లేవు...." సగర్వంగా మాట్లాడుతూ ఆగిపోయి, మేఘనాథ్ ముఖ కవళికలను గమనిస్తూంది. 'పిట్ట కథలాగా వింటున్నాడా? లేక పరమ సత్యంగా తీసుకుంటున్నాడా?' అని ఆలోచిస్తూంది. అయినా తనకు ఎట్లా తెలుస్తుంది? ఎదురుప్రశ్న వేస్తే? మన లోకంలో ఉన్నదీ లేనిదీ తెలుస్తుందిగా— అనుకుంది.

"ఏమండీ... ఎంతవరకూ విన్నారు?" అంది.

"అలకానగర పట్టమహిషి..."

"మేఘ సందేశంలోనా?"

"కాదు, కాదు, రైలుపెట్టెలో" అని నవ్వాడు. మహేశ్వరి కూడా నవ్వడానికి ప్రయత్నించింది. కాని ఆమెకు నవ్వురాలేదు. పైగా కొంచెం కోపం కూడా వచ్చింది.

"మీరు నవ్వడానికి కాదు నేను వాగేది. అంతా విన్న తరువాత నాకు సరిఅయిన సమాధానం ఇవ్వాలి. ఇవ్వకపోతే రైలులోనుంచి బయటికి తోస్తాను, తెలుసా?" అంది. మేఘనాథ్ అదిరి పడ్డాడు. ఆమె ఏమైనా చెయ్యగలదు. ఆమెకు పట్టుదల ఎక్కువ. ఈ విషయాన్ని మేఘనాథ్ ఎప్పుడో గ్రహించాడు. మహేశ్వరి చిలిపితనాన్ని కూడా ఇంతకు ముందే చవిచూచాడు. అందువల్ల ఆమె మాట్లాడిన పరుషమైన వాక్యానికి బాధపడలేదు. పైపెచ్చు మరింత సహనాన్ని తెచ్చిపెట్టుకున్నాడు.

"మీ ప్రసంగం ఇంకా పూర్తికాలేదు. నేను సమాధానం ఇవ్వవలసిన అగత్యం కూడా రాలేదు. అప్పుడే ఇంత శిక్షా! ఊ కానివ్వండి" అంటూ నవ్వుతూ జవాబిచ్చాడు. మహేశ్వరి తిరిగి చెప్పడం ప్రారంభించింది.

"నేను ఎంతవరకు చదువుకున్నానో తెలుసా?"

"బాగానే చదువుకుని ఉంటారు..."

"అదే అర్థంలేని జవాబు. మీ ఊహకు అందని సత్యం. తెలుగు ఇంగ్లీషు భాషలలో రెండు డాక్టరేటు పట్టాలు పుచ్చుకున్నాను. ఇంతేకాదు సుమండీ. విదేశ భాషలు నాలుగు అయిదు అనర్గళంగా మాట్లాడ గలను."

మేఘనాథ్ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ కనురెప్పలు ఎగరవేశాడు.

"ఆశ్చర్యపడకండి. మా అమ్మ మరణించగానే మా నాన్నగారు పిచ్చివారై పోయారు. మనస్సుకు శాంతి లభించడంకోసం విదేశాలలో పర్యటించారు. వెంట నన్ను కూడా తీసుకువెళ్ళారు. అందువల్లే ఇన్ని భాషలు నేర్చుకోడానికి అవకాశం లభించింది. అసలు వారు విదేశాలలోనే ఉండిపోవడానికి నిశ్చయించుకున్నారు. కాని నా బలవంతంమీద స్వదేశానికి తిరిగి వచ్చారు."

"స్వదేశం స్వర్గంకన్న మిన్న!"

"మీరు వింటున్నారని నాకు తెలుసు మధ్యలో అడ్డుతగలబోకండి. నాకు కోపం వస్తుంది." అంది. మేఘనాథ్ నోరుమూసుకుని కూర్చున్నాడు. ఇక పలకరించినా జవాబివ్వకూడదనుకున్నాడు.

"ఇక చివరికి వచ్చేశాము. సంగీతం ఎవరిసొత్తు?"

"మగువది."

"ముమ్మాటికీను. దానిలోకూడా నాది అందె వేసిన చెయ్యి. నా పాట వింటారా?"

"వద్దులెండి. సంగీతంలో నాకు అంత అనుభవం లేదు."

"సంగీతం విని ఆనందించడానికి అనుభవం అక్కర లేదండి. కాని అభిరుచి లేనివారికి చెవిటికి శంఖం ఊదినట్లు ఉంటుంది." మేఘనాథ్‌కు ఒంటినిండా రేగుముళ్ళు గుచ్చుకున్నట్లయింది. చెంపమీద కొట్టడం ఇది రెండవ సారి. కాని, ఏం చేస్తాడు? ప్రస్తుతం ఆమె ఆశ్రయంలో ప్రయాణం చేస్తున్నాడు. 'అన్నీ అనుభవించవలసిందే!' అనుకున్నాడు.

"మానవుడు భౌతికమైన ఏ ఔన్నత్యాలకై అహర్నిశలు తపనపడుతూ తపస్సుచేస్తూ ఉంటాడో ఆ ఔన్నత్యాలన్నీ నాలో ఉన్నాయి. చేతినిండా డబ్బు ఉంది. అందం ఉంది. చదువు, సంస్కారం— అన్నీ ఉన్నాయి. ఇవన్నీ నేను తపనపడి, తపస్సుచేసి పొందినవి కాదు. అయాచితంగా వచ్చినవి. నా భర్త మూడు సంవత్సరాలనుంచీ వ్యాధిగ్రస్తులై ఉన్నారు. మూసిన కన్ను తెరవరు. కన్నెత్తిచూడరు. దేశ దేశాలు తిప్పాను. లాభం లేకపోయింది. నాలో ఉన్న ఈ ఔన్నత్యాలన్నీ ఏ విధంగా నా భర్తకు ఆరోగ్యం సమకూర్చడానికి తోడ్పడతాయి? తోడ్పడకపోతే ఈ ఔన్నత్యాలకు విలువ ఏమిటి? వీటికి మీరు సమాధానం చెప్పాలి" అంటూ తన ప్రసంగాన్ని ముగించింది. వాడి అయిన బాణం గురినుండి తప్పించుకుని పైకి పైకి వస్తున్న సింహంలాగ ఆమె రెప్పవాల్చకుండా తనవైపు చూస్తూ ఉంది. ఆమెకు సమాధానం ఇవ్వాలి. ఇవ్వకపోతే నిశితమైన చూపులనే పంజాతో చీల్చి చెండాడుతుంది.

"ఇది తర్కానికి అందని సమస్య. మహర్షులు సయితం అన్వయించలేని వివాహాంశ." ముక్తసరిగా జవాబిచ్చాడు. మహేశ్వరికి నచ్చలేదు. అప్పటికే ఆమె చాలా డస్సిఉంది. అతనిని బలవంతంచేసి సమాధానం పొందాలనే కుతూహలం నీరసించి పోతూఉంది. అయినా అతడు మాత్రం...మరెవరైనా సరే... ఏం సమాధానం ఇస్తారు? తనకన్నా మరొకరికి ఏం జవాబు గోచరిస్తుంది? ఇది సామాన్యమైన ప్రశ్న కాదు. ఈ సృష్టిమూలాన్నే పెకలించగల ప్రశ్న. మూల విరాట్టునే నిలిపివెయ్యగల ప్రశ్న.

అలసటవల్ల మహేశ్వరి కొంచెంగా కన్నుమూసింది. మేఘనాథ్ ఆమె వంక చూస్తూ కూర్చున్నాడు. ఎంత చిలిపితనం! ఎంత అమాయకత! అనుకున్నాడు. మహేశ్వరి కళ్ళు తెరిచేటప్పటికి రైలుబండి గమ్యాన్ని చేరుకుంది. అందరూ దిగిపోతున్నారు. మేఘనాథ్, పిల్లవాణ్ణి చంకన ఎత్తుకున్నాడు.

"మరో రెండు రోజులు మద్రాసులో ఉండటమే సంభవిస్తే, తిరిగి మిమ్మల్ని కలుసుకుంటాను. అప్పుడు మీ ప్రశ్నకు సమాధానం ఇస్తాను. కాని, ఒక్కటిమాత్రం గుర్తు ఉంచుకోండి. భౌతికమైన ఔన్నత్యాలు మానవునికి అనంతమైన ఆనందాన్ని ఇవ్వలేవు. వస్తాను" అంటూ దిగి వెళ్లిపోయాడు. మహేశ్వరి మనస్సు అప్పటికే వికలమై ఉంది. అందువల్ల అతని చివరి మాటలు సరిగ్గా ఆమెకు వినిపించలేదు. వినిపించుకోవాలని ప్రయత్నం చెయ్యలేదు కూడాను.

ఆంధ్ర ప్రభ
సచిత్ర వారపత్రిక

**1965, నవంబరు 1 నుంచి**

**కొత్త ప్రకటన రేట్లు**

కాజువల్ : కాలం సెం. మీ. 1 కి 7-50
కంట్రాక్టు: కాలం సెం. మీ. 1 కి రు. 6-80
(250 సెం. మీ. లు, ఆపైన)
(ప్రకటనకు కనీస స్థలం సిం. కాలం— 5 సెం. మీ. లు)

**అట్ట పేజీలు**

**4 వ పేజీ-రెండు రంగులు**

కాజువల్ : ప్రకటన 1 కి రు. 1100/-
కంట్రాక్టు : ప్రకటన 1 కి రు. 950/-
(కనీసం 6 ప్రకటనలు)

**2 వ పేజీ, 3 వ పేజీ— ఒక రంగు**

కాజువల్ : ప్రకటన 1 కి రు 700/-
కంట్రాక్టు : ప్రకటన 1 కి రు. 600/-
(కనీసం 6 ప్రకటనలు

**కొలతలు :**

కాలం వెడల్పు 5 సెం. మీ.
కాలం నిడివి 23 సెం. మీ.
పేజీకి 3 కాలంలు

ఇతర వివరములకు దిగువవారికి వ్రాయండి:
అడ్వర్టయిజ్‌మెంట్ మానేజర్,
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు- 2

పది రోజుల తరువాత మహేశ్వరి మద్రాసు సెంట్రల్ స్టేషనులో మూడవ తరగతి రైలుపెట్టెలో కూర్చుని ఉంది. అంచులేని తెల్లని చీర కట్టుకుంది. తెల్లని రవిక తొడుక్కుంది. నుదుట బొట్టులేదు. వేళ్ళకు ఉంగరాలు లేవు. కంఠం బోసిగా ఉంది. ప్లాట్‌ఫారం మీద కిటికీ దగ్గర ఒక వృద్ధుడు నిలుచున్నాడు. ఆయన తల పూర్తిగా నెరిసిపోయి ముగ్గుబుట్టలా ఉంది. సిల్కు సూటు వేసుకున్నాడు. బంగారంతో చెయ్యబడిన కళ్ళజోడు పెట్టుకున్నాడు. పక్కన ముగ్గురు నౌకర్లు కంట తడిపెడుతూ నించున్నారు. వృద్ధుడు కూడా అప్పుడప్పుడు కళ్ళజోడు తీసి, పట్టు రుమాలుతో కళ్ళు తుడుచుకుంటున్నాడు. టైము గడిచినకొద్దీ ఉద్విగ్నత పెరుగుతూంది.

"అమ్మా... మరొక్కసారి ఆలోచించమ్మా. కనీసం ఈ వృద్ధునిమీద కనికరం చూపు" అన్నాడు వృద్ధుడు.

"లాభంలేదు, నాన్నగారూ! నా సంగతి మీకు తెలుసుగ? దయచేసి నన్ను బలవంత పెట్టకండి."

వృద్ధునికి కన్నీరు మరీ ఎక్కువయింది. గుంటలు పడిన ముఖంమీద కన్నీరు నిలిచిపోయింది. అతడు తుడుచుకునే ప్రయత్నం మానేశాడు. స్టేషను గడియారంలో పెద్దముల్లు వేగంగా తిరిగిపోతూ ఉంది. మరో అరగంటలో రైలు కదులుతుంది. వృద్ధుని హృదయంలో బీభత్సం మరింత ఎక్కువయింది. మహేశ్వరి సంగతి తనకు బాగా తెలుసు. పట్టిన పట్టు వదలదు. ఇక ప్రయత్నించి కూడా లాభం లేదనుకున్నాడు. కూతురు వంక తదేక ధ్యానంతో చూస్తూ ఉన్నాడు. బంగారపు బొమ్మ. ఇక అగుపించదు. తిరిగి రాదు. వెళ్ళిపోతూ ఉంది, అనంత దూరానికి...

# అలకానగరం

ఇంతలోకే ఆనందుణ్ణి చంక నెత్తుకుని మేఘనాథ్ పరుగెత్తుకుంటూ, రొప్పుకుంటూ వస్తున్నాడు. వచ్చి వృద్ధుని దగ్గిర ఆగిపోయాడు.

"ఇదేనా అండీ కాశీ వెళ్ళే పెట్టె?" అన్నాడు. వృద్ధుడు వినిపించుకోలేదు. మహేశ్వరి మేఘనాథ్‌ను గుర్తుపట్టింది.

"అవునండీ. మీ రైలెక్కడికి?" అంది.

"కాశీకి... అరే... మీరా...." అంటూ నిర్ఘాంతపోయి ఆమె వంక చూశాడు. జరిగిన ఉపద్రవాన్ని ఆమెను చూడగానే గ్రహించాడు.

"పరమేశ్వరుడు నా పసుపు కుంకుమలు అన్యాయంగా అపహరించాడు. నేను చేసిన పాపాన్ని గురించి తెలుసుకోడానికే కాశీ వెడుతున్నాను. రండి, ఎండీ ఎక్కండి. ఆఖరి ప్రయాణంలో కూడా తోడు ఉందురుగాని. మరిచిపోయాను. వీరు మా నాన్నగారు. నాన్నగారూ! ఈయన్ని మేఘనాథ్ అంటారు" అంది. మేఘనాథ్ ఆయనకు నమస్కరించాడు. ఆనందుణ్ణి తీసుకుని రైలు ఎక్కాడు.

"పీడెక్కడికి?" అని ప్రశ్నించింది.

"కాశీకి. ఇక్కడ అనాథ శరణాలయాలలో వీడికి ఆశ్రయం దొరకలేదు. అందుకునే వెంట తీసుకు వెడుతున్నాను. అక్కడే వీడికి కూడా ఆశ్రమం ఇప్పిస్తాను" అని జవాబిచ్చాడు.

"మంచిపని చేస్తారు! ఇంత చిన్న వయస్సులోనా? లోకం ఇంకా గొడ్డుపోలేదండీ. వాణ్ణి ఇటు ఇవ్వండి" అని ఆనందుణ్ణి ఎత్తుకుంది.

"నాన్నగారూ! వీణ్ణి ఎత్తుకోండి. నేనూ వస్తున్నాను. ఒరేయ్, సామాను దింపండి" అంది. వృద్ధుడు ఆనందుణ్ణి ఎత్తుకున్నాడు. అతని కళ్ళ వెంట ఆనంద బాష్పాలు రాలాయి. నౌకరులు సామాను దింపారు. మేఘనాథ్ ఆమెవంక ఆశ్చర్యంగా చూస్తున్నాడు. 'ఈమె ఎప్పుడు ఏ పని చేసినా విచిత్రంగానే ఉంటుంది' అని అనుకున్నాడు. మహేశ్వరి పిల్లవాణ్ణి చంక నెత్తుకుంది.

"మేఘనాథ్ గారూ! వెళ్ళగానే మీ అడ్రసు వ్రాయండి. ఆనందుడు నాకు భారమైనప్పుడు మీకు వ్రాస్తాను. మీరు వచ్చి తీసుకువెళ్ళాలి. మీరు రాకపోతే... నా సంగతి మీకు తెలుసుగా... మేడమీదనుంచి వీణ్ణి కిందికి తోస్తాను. పద, నాన్నా. పోదాం" అంటూ ముందుకు నడిచి వెళ్ళిపోయింది. వృద్ధుడు విజయలక్ష్మిని చేపట్టిన యోధుడులాగా ఆమె వెనకాల నడిచి వెళ్ళాడు.


"చిలిపి పిల్ల" అంటూ మేఘనాథ్ వారు కనుమరుగయ్యేవరకూ చూస్తూ ఉండిపోయాడు. ★

ఉష్ణోగ్రత 20°ఫా వరకు తగ్గిచల్లబడుతుంది

GULMARG

గుల్‌మార్గ్ అసలైన ఎయిర్-కూలర్

అమోఘమైన కూలింగ్
చిక్కులు ఏర్పడని ప్రవర్తన
సమగ్రమైన పనితనము
వడకట్టబడిన మంచి గాలి
సులువుగా తీసుకుపోదగినది
1 సంవత్సరము హామీ



నేడే మీ గుల్‌మార్గ్ డీలరును కలిసి ఉచిత ప్రయోగాన్ని చూడండి.

ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

9-ఎ, కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ-1

JWT ELE 3959